శ్రీరస్తు.

శ్రీ మేధాదక్షిణామూర్తయే నమః

శ్రీవాతేశ్వరశతకము.

(ముక్తపదగ్రస్త సీసద్వాదశకము)

రఘుపతిరాయకవీయము.

[illegible] ముద్రాక్షరశాలయందు
వి. కే నాయుడుచే
ముద్రింపబడెను.

1,000 ప్రతులు.

1913.

కాకినాడ.

ఉపోద్ఘాతము.

ఆర్యులారా?

ఇయ్యది చేవలిపుర నివాసుండును చేవలివంశపయఃపారావార రాకాసుధాధాముండును చేవలి బలరామకృష్ణశాస్త్రిపుత్రుండును అగు రఘుపతిమంత్రివర్యునిచే సకలజనమనఃపద్మ వికాసంబునగునట్టుల శ్రీపరమేశ్వరార్పణంబుగ రచియింపంబడియె. క్షీరోదకన్యాయంబునఁ దెలియు మత్కృతగ్రంథ విశేష దోషాదోషంబులను నీరంబులఁ విడచి క్షీరంబులఁ పరిగ్రహించు రాజమరాళంబు తెఱంగున విభావించి చిత్తంబు పరాయత్తంబుగాకుండ విశ్రమించి నన్నాదరింప ప్రార్థించుచున్నాఁడ.

చేవలి, గుంటూరుజి॥
తెనాలితాలూకా.

ఇట్లు విధేయుండు
చేవలి రఘుపతిరావు.

శ్రీరస్తు.

శ్రీమేధాదక్షిణామూర్తయే నమః.

శ్రీవాతేశ్వర శతకము.

రఘుపతిరాయకవీయము.

(ముక్తపద సీస ద్వాదశికము)

సీ॥ శ్రీశిఖరీంద్రజా◆ చిత్తాబ్జమార్తాండ
తాండవక్రీడనో◆ త్సాహపురుష

పురుషోత్తమాస్త్రసం♦ ప్లోషపురత్రయ
దైత్యసూర్తి పూర్ణప్ర♦ ధానతత్త్వ
తత్త్వవింశతిపంచ♦ కత్త్వైక విగ్రహ
గ్రహరాట్త్రినేస్థఘో♦ రప్రతాప
తాపసావళిపూజి♦ తపదపయోజాత
జాతవేదోరుజా♦ జ్వాల్యనయన

తే॥ యనఘజన సముదాయకా♦ ననవిచార
చారణాప్తస్వర్గీతప్ర♦ సంగఖేల
ఖేలనాఖేల నిర్జితాఖిలకాల
కాలమదభంగ! చేవలి♦ వాలిలింగ. 1

సీ॥ విహగేంద్ర తురగసే♦ వితమృదుపదపద్మ
పద్మరాగవిభూష♦ భవ్యదేహ
దేహార్ధశైలపు♦ త్రీరూపవిభ్రమ
భ్రమరమేచక కంఠ♦ భక్తపక్ష
పక్షద్వయవిభాస♦ భవ్యయశోచంద్ర
చంద్రకోటిసమాన♦ సౌకుమార
మారమనోగర్వ♦ హరసువిక్రమ
క్రమనతజనప్రియా♦ కాలకంఠ

తే॥ కంఠవలయిత భూషిత♦ ఘనభుజంగ
జంగమాదినివాసకు♦ రంగధార
ధారణాద్యుక్తనిరుపమో♦ ద్దామకాల
కాలమదభంగ! చేవలి♦ వాలిలింగ. 2

సీ॥ కామకోటివిలాస • కైలాసగిరివాస
వాసవార్చితపాద • వనజ
నీరేభదైత్యనా • హరచాపప్రతాప
తాపసముఖ్యనా • తాపహార
రణసముత్సాహచా • రాజసేవ్యపదపద్మ
పద్మనైగంధారి • భవ్యవనజ
వనజాక్షవరాంచార • వరశ్రీయుగళ
గణపతీశ్వరవంద్య • కాలరుద్ర

తే॥ రుద్రబిల్వార్చితయుక్త • లోకమిత్ర
మిత్రచంద్రాగ్ని నేత్రస • న్మిత్రకల్ప
కల్పకోటిసహస్ర సంకలిత కాల॥ కాల॥ 3

సీ॥ ప్రశమితాఖిలదోష • ప్రవిమలమృదుభాష
భాషాపతికరోష • పంచవదన
మహనీయతపనీయ • మందమహీధరధర్మ
ధర్మనందనసహాయా • దరప్రపూజ్య
పూజ్యతాఖిలలోక • రాజ్యలక్ష్మీవాస
వాసవార్చితపద • భాసమాన
మానవేంద్రస్తుత్య • మహితాసుపరిహార
హారకల్పితసర్ప • హారకకేశ

తే॥ కేశభల్లాణనృపసుంద • రీభుజంగ
జంగమస్థావరాఖ్యాత • గగననిలయ
లయవిశేషాదితాండవో • ల్లాసకాల॥ కాల॥ 4

సీ॥ శ్రుతిచతుష్టయఘోట ♦ సురతటినీజూట
జూటశోభితచంద్ర ♦ సుగుణధామ
ధామసూర్య విదార ♦ భీమసామజదైత్య
దైత్యారిముఖదైవ ♦ తగణశరణ
శరణాగతవిచక్షు ♦ నిరుపమానకటాక్ష
యక్షయాభీలరా ♦ ద్రాగ్నిధార
ధారుణీధ్రవిహార ♦ ధర్మశాస్త్రవిచార
చారణామరసేవ్య చరణపద్మ

తే॥ పద్మరాగోజ్వలాంచిత ♦ భవ్యభవన
వనధితూణీరసంభృత ♦ భక్తకల్ప
కల్పసాహస్రనిమిషవి ♦ కల్పకాల॥ కాల॥ 5

సీ॥ బ్రహ్మాండమండల ♦ ప్రకరపూరితగర్భ
గర్భస్థితార్భక ♦ కరణచరణ
రణసతీముఖనవ ♦ రాజీవభాస్కర
కరధృతసారంగ ♦ కల్పరాగ
రాగరోషవిహీన ♦ భోగిశయనబాణ
బాణదైత్యేశ్వర ♦ ద్వారనిలయ
లయసముత్సాహకా ♦ లాభనందితురంగ
రంగదుత్తుంగవీ ♦ రప్రతాప

తే॥ తాపసస్తోత్ర నిరుపమ ♦ దానదక్ష
దక్షయజ్ఞవినాశకా ♦ ధర్మనిరత
నిరతిశయభక్త సంసేవ్య ♦ భరితకాల॥ కాల॥ 6

సీ॥ గిరిరాజదుహితభా • సురవక్త్రసారస
సారసాప్తవిచిత్ర • చర్మవసన
సనకాదిమునిమనో • ధనచయపరిహార
హారబంధురమహో • ఘోరగరళ
గరళశోభితకంఠ • కలధౌతగిరిచాప
చాపసంధాన జం • ఝానిలాప్త
ఆప్తత్రిలోకవం • ద్యాంచితసౌభాగ్య
సౌభాగ్యహీన వి • స్మారదూర

దూరబాంధవ వరభక్త • పారిజాత
జాతకర్మాది రహితసం • జాతకాల
కాలకంధరనిర్జితా • భీల కాల॥ కాల॥ 7

సీ॥ శరరుహాస్త్రస్వాయో • షాహోసఘనవాత
వాతసంజాతాభి • వంద్య భర్గ
భర్గత్రయాధిప పవమానహితవహ్ని
వహ్నిసందోహాగ్ర • వారిఘోష
ఘోషభామాదృక్చ • కోరరాకాచంద్ర
చంద్రభూధరధైర్య • సాధురాగ
రాగాదిగుణదోష • రహితశాశ్వతకాల
కాలకంధర పాణిశూల • ఘటితశూల

శూలరోగాదివర్జిత • శుభ్రదేహ
దేహధారణసద్భక్త • దేవభూజ
భూజనాంచిత సంస్తుత్య • భూతకాల॥ కాల॥ 8

సీ॥ అద్రిజాకుచకుంకు ♦ మాంకితఘనవక్ష
వక్షస్స్థితోరగ ♦ వరవిభూష
భూషదూషణదూర ♦ బుధమానసనిశాంత
శాంతవిగ్రహశర ♦ శ్చంద్రవదన
వదనరారుదారుకా ♦ వనసతీసంభోగ
భోగదాయకసితాం ♦ భోజనేత్ర
నేత్రాభికృతచర్మ ♦ నీరజాసనసూత
సూతాభివంద్యని ♦ ర్ధూత పాప
పాపశయనాభివాదన ♦ పాదకమల
కమలసంభవమస్తక ♦ విమలహార
హారన్వైయాఘ్రఘు ద్దైత్యవి ♦ స్తార కాల॥ కాల॥ 9

సీ॥ కాళీముఖోద్యాన ♦ కంజాక్షసుతమిత్ర
మిత్రసంస్తుతదేవ ♦ మిత్రపోష
పోషితాఖిలలోక ♦ భువనైకసమ్మోహ
మోహశోకవిహీన ♦ ముదితహృదయ
హృదయసంస్థితలసత్ పృథుచరాచరకోటి
కోటిభాస్కరతేజ ♦ కూటరహిత
హితజనానీకసే ♦ వితపాదనీరజ
నీరజోద్భవవంద్య ♦ నిగమతార్క్ష్య
తార్క్ష్యవాహనసాయక ♦ దగ్ధకామ
కామవర్జితగోకర్ణ ♦ కర్ణభూష
భూషణప్రియవిస్తార ♦ భూతకాల॥ కాల॥ 10

సీ॥ శృంగారరంగత్త్ర ♦ రంగ గంగాసంగ
సంగరహితదేవ ♦ సార్వభౌమ
భౌమనైరృత్యర్చిత ♦ పతితరాక్షసనాశ
నాశరహితకావ్య ♦ నగవిహార
హారబంధురమహా ♦ ఘోరపాపవిశేష
శేషాహివలయుని ♦ దోషనిలయ
లయకాలతాండవో ♦ ల్లాసకల్పితచిత్ర
చిత్రజానేకని ♦ జతపిభూతి

భూతిలేపనసర్వాంగ ♦ ధాతృసూత
సూతసేవితమృదుపాద ♦ సుగుణధామ
ధామసంయుక్త శాస్త్రవో ♦ ద్దామకాల॥ కాల॥ 11

సీ॥ శ్రీమేనకాత్మజా ♦ చిత్తాబ్జసారంగ
సారంగధృతశేష ♦ సర్పభూష
భూషణప్రియశిరో ♦ భూషణోత్పలమిత్ర
మిత్రసంసేవిత ♦ మిహిరనేత్ర
నేత్రాగ్నిసందగ్ధ ♦ నీరజాంబకపుత్ర
పుత్రవారణవక్త్ర ♦ భూషితాంగ
అంగజానేకస ♦ మంచితసుకుమార
సుకుమారజనకసం ♦ స్తూయబాణ

బాణదైత్యేంద్రసేవిత ♦ పాదపద్మ
పద్మజాసనసూతకృ ♦ పాకటాక్ష
అక్షయూర్జితకీర్తివి ♦ స్తారకాల॥ కాల॥ 12

సీ॥ అఖిలలోకాధార ♦ హాటకాచలధీర
నిఖిలశాస్త్రవిచార ♦ నిర్వికార
వనజనయనబాణ ♦ వర్ణితాంబుధితూణ
సురుచిరకల్యాణ ♦ స్తుతపురాణ
ఖరకరశశినేత్ర ♦ కపటనాటకసూత్ర
దివిజాసురస్తోత్ర ♦ దీనపాత్ర
ధవళగోరాడ్వాహ ♦ తారాచలసుగేహ
త్రిభువనసమ్మోహ ♦ దివ్యదేహ

భక్తమానసకాసార ♦ పరమహంస
పృథ్వీభృద్రాజకన్యకా ♦ దృక్చకోర
పూర్ణశీతాంశ మ్రొక్కెద ♦ బ్రోవుమయ్య॥ కాల॥ 13

సీ॥ ఎవనిసంపదజూచి ♦ భువనకంటకుఁడైన
కాలాంహిముంజేతి ♦ కడియమయ్యె
నెవనిధీరతమెచ్చి ♦ దవిలిపట్టగరాని
జంఝానిలాప్తుండు చక్షువయ్యె
నెవనిభాగ్యతకోర్చి ♦ నవలిమ్రింగగలేని
హాలాహలంబునా ♦ హారమయ్యె
నెవనిశీలమునెంచి ♦ కువలయాహితులగున
పృథులభేతాళముల్ ♦ భృత్యులయిరి

అట్టిమహనీయుఁడైన ♦ సర్వజ్ఞుఁడెవఁడో
వానికేగాని స్వప్నేపి ♦ వాంఛతోడ
మ్రొక్కనెటువంటిదేవస ♦ మూహములకు॥ కాల॥ 14

సీ॥ దనుజామరుల బాహు ♦ దర్పమై ఖరివల్ల
కదలనేరని తేరు ♦ కదలగల్గె
నీరజాసనుండాది ♦ నిఖిల వేల్పుల చేత
బట్టనోపని విల్లు ♦ బట్టగల్గె
పాకశాసనుండాది ♦ బలుబలాఢ్యులు పట్టి
వేయగూడని యమ్ము ♦ వేయగల్గె
రమణీయమైన మేల్ ♦ రథచక్రయుగళంబు
కూడనియని జోడు ♦ కూడగల్గె
ప్రాణిలేనట్టి హాయములు ♦ పారగల్గె
సానబెట్టని ములికికి ♦ సానగల్గె
పట్టి త్రిపురంబులను గూల్చి ♦ నట్టి వేళ॥ కాల॥ 15

సీ॥ సారంగసంహార ♦ సారంగకేయూర
సారంగహృచ్చోర ♦ సార్వభౌమ
కాంచనాంబరమిత్ర ♦ కాంచనాంగికళత్ర
కాంచనాక్షస్తోత్ర ♦ కామరహిత
పుణ్యజనాధ్యక్ష ♦ పుణ్యజనవిపక్ష
పుణ్యజనసుపక్ష ♦ బుధవిచక్ష
ధవళగోరాడ్వాహ ♦ ధవళభూభృద్గేహ
ధవళసుందరదేహ ♦ ధర్మనిరత
వార్ధితూణీరసత్కృప ♦ వార్ధిసాంద్ర
పంచసాయక సంహార ♦ పంచవదన
భానుకోటిసమప్రభ ♦ భానునేత్ర॥ కాల॥ 16

సీ॥ శరణాగతత్రాణ ♦ జనులనురక్షింప
మునికుమారునిఁబ్రోచి ♦ మనుటసాక్షి
దాసజనాభీష్ట ♦ దాయకుండనిచెప్ప
పార్థునకిడుపాశు ♦ పతముసాక్షి
భక్తవశ్యుఁడవంచు ♦ ప్రబలులోకోక్తికి
దైత్యేంద్రునకుబంటు ♦ తనముసాక్షి
దీనబంధుండని ♦ దీపించుకవికి
నలకాధిపతితోడి ♦ చెలిమిసాక్షి

పతితపావనుఁడనియెడి ♦ శ్రుతికిభువిని
వీరభక్తుండు కన్నప్ప ♦ విభుఁడుసాక్షి
గాన నన్నట్టుకడ తేర్చి ♦ కనుటసాక్షి॥ కాల॥ 71

సీ॥ వెలిపట్టువస్త్రంబు ♦ లెలమిభక్తులకిచ్చి
దంతిచర్మంబీవు ♦ దాల్చినావు
ఇనశశిహారముల్ ♦ వినతులకర్పించి
పట్టి చిల్వాలమెడ ♦ జుట్టినావు
మృగమదగంధంబు ♦ తగసేవ్యులకొసంగి
యంగజభూతిమయి ♦ నలదినావు
రమ్యహర్మ్యములందు ♦ విహీనిదాసులనుంచి
మరుభూమిలోనుండ ♦ మరిగినావు

సరసదివ్యాన్నపానముల్ ♦ పరులకొదలి
ఘోరవిషవహ్నికీలల ♦ నారగించి
ప్రబలినాఁడవు నీవంటి ♦ ప్రభులుగలరె॥ కాల॥ 1

సీ॥ కఠినపాతకసము ♦ త్కటఘోరఫణులకు
పతగిరాజంబునీ ♦ పాదభక్తి
యనివార్యమైనదో ♦ షాంబురాశికిమహా
బాడబానలమునీ ♦ పాదభక్తి
ఘనవిపద్గాఢాంధ ♦ కారంబునకు బాల
భానుబింబంబునీ ♦ పాదభక్తి
జననస్థితివిలయ ♦ ఘనఘనాసమికి
ప్రళయానిలంబునీ ♦ పాదభక్తి
శమనకింకరసామజ ♦ సంఘములకు
భయదకంఠీరవంబునీ ♦ పాదభక్తి
పరమకల్యాణయుతమునీ ♦ పాదభక్తి॥ కాల॥ 19

సీ॥ కరమునహేమాద్రి ♦ గలిగియుండినసీకు
కనకంబునేనివ్వ ♦ ఘనుడఁగాను
నలకాధిపతినీకు ♦ నాప్తుఁడైయుండఁగ
కానుకల్ నేనివ్వ ♦ ఘనుఁడగాను
నమరభూజంబింట ♦ నాటపట్టైయుండ
కామ్యముల్ నేనివ్వ ♦ ఘనుఁడగాను
జగదేకమాతనీ ♦ జవరాలునైయుండ
కామసౌఖ్యంబివ్వ ♦ ఘనుఁడగాను
నెవ్విధంబుననీకొక్క ♦ గవ్వమైన
నివ్వజాలనుగానినీ ♦ కిష్టమొదవ
నివ్వఁదలచితి కృతిభువి ♦ నివ్వటిల్ల॥ కాల॥ 20

సీ॥ సంసారసంతప్త ♦ సంగతమయినాదు
చిత్తంబునీమీఁద ♦ చేరఁబోదు
నమృతదివ్యాన్నమ్ము ♦ లారగించఁగసాగి
జిహ్వనీస్మరణంబు ♦ సేయలేదు
నారీమణులముద్దు ♦ నగుమొగంబులుజూడ
గలిగిదృక్కులునిన్ను ♦ గానరావు
వివిధదుర్భాషల ♦ వినఁగోరికర్ణముల్
మించినీ కథలాల ♦ కించబోవు

శ్రవణమననార్చనాదిస ♦ ద్వివిధగతుల
నిన్ను మెప్పింపగాఁలేసి ♦ నన్నుఁగూర్చి
యేమిసేయంగదలతువో ♦ యీశ్వరాజ్ఞ॥ కాల॥ 21

సీ॥ బహుదినంబులునిన్ను ♦ ప్రార్థనల్గావించి
చెందెనీముకుటమై ♦ చందమామ
బలువత్సరములునీ ♦ పదపద్మములుగొల్చి
చెందెనీహారమై ♦ చిలువఱేఁడు
నానాళ్లుభవదీయ ♦ నామస్మరణచేసి
చెందెనీచక్షువై ♦ చెలఁగువహ్ని
చిరకాలమునుతవ ♦ సేవరెక్కొనజేసి
చెందెనీనెలఁతయై ♦ శీతనగజ

వారితోపాటునినుజెంద ♦ వాంఛగలిగి
భక్తితోడుతనాదగు ♦ శక్తికొలఁది
పాటుబడుచుంట సన్నుగా ♦ పాడవయ్య॥ కాల॥ 22

సీ॥ గంధసింధురముఖ్య • సాధనోపేత (శ్రీ)
కరరథారూఢులై • బరగువారు
హారకేయూరముం • జీరశోభితవజ్ర
భూషణావళిచేత • బొదలువారు
భువనమోహనమైన • పూర్ణేందుముఖులతో
వలరాజుకేళిలో • మెలగువారు
పుత్రమిత్రకళత్ర • బంధుబంధుజనదాస

దాసీజనంబుల • దనరువారు
పూర్వజన్మంబులో నిన్ను • పూజజేసి
మఱలజన్మించినట్టియా మహితయశులు
వారలేకాని పిరలె • వ్యర్థకారు॥ కాల॥ 23

సీ॥ అడవులనివసించి • యాహారముత్యజించి
ఘోరతాపసినయ్యు • గుందలేను
పశువునుబిగగట్టి • బంగారుద్రవయబెట్టి
గోమేధములుసేయ • నోరలేను
నాకలిచేస్రుక్కి • యాయాసములజిక్కి
చెలగియుపోష్యముల్ • సేయలేను
నిహపరంబులరోసి • యింద్రియాదులబాసి
యోగినై వనమున • కేగలేను

సరసదివ్యాన్నదానముల్ • సలుపలేను
సార్వకాలంబు నీపాద • సరసిజముల
సేవయేతప్పవేరేమి • చేతగాదు॥ కాల॥ 24

సీ॥ శరణాగతావళి ♦ సత్కృపారసముచే
క్రేగన్నులనువిలో ♦ కించుమహాశయులు
భక్తజనావళి ♦ ప్రార్థనల్ గావింప
చెవియొగ్గియాలన ♦ సేయుసొగసు
కవిజనుల్ నినుగూర్చి ♦ కబ్బముల్చెప్పంగ
డెందంబునానంద ♦ మొందుహాసు
నేప్రొద్దునీనామ ♦ మెంచిధ్యానించునా
హెచ్చుదాసులజూచి ♦ మెచ్చుసొలపు

చెప్పవశమానె వేనోళ్ళ ♦ శేషునకును
వనజగర్భుండుతోడైన ♦ వత్సరంబు
లారుమున్నూరుగానివే ♦ లార్లుగాని॥ కాల॥ 25

సీ॥ గుణహీనుఁడనియెంచి ♦ నినుజూడనంటివా
యెంచినన్ బ్రోచువా ♦ రెవ్వరింక
ధర్మహీనుండని ♦ దయజూడనంటివా
యెంచినన్ బ్రోచువా ♦ రెవ్వరింక
శౌచహీనుండని ♦ క్షమియింపనంటివా
యెంచినన్ బ్రోచువా ♦ రెవ్వరింక
భక్తిహీనుండని ♦ పాటించనంటివా
యెంచినన్ బ్రోచువా ♦ రెవ్వరింక

తనయుఁడొనరించు కృత్యముల్ ♦ తగసహించి
సొంపుమీరంగ దండ్రిర ♦ క్షింపుమాడ్కి
పుత్రవాత్సల్యతనుజూపి ♦ బ్రోవుమయ్య॥ కాల॥ 26

సీ॥ రంగదోత్తుంగస • ద్గాంగేయసౌధాగ్ర
ఘటితరత్నవికాస • కలశములును
మరకతవైడూర్య • మండితమణిలస
న్నీలంపుజిగిబిగి • దూలములును
కెంపులపగడాల • గినిసినతోరంపు
కుడ్యంబులురౌప్య • కోశములును
చారుసుందరమగున శశికాంతవేదికల్
బలుపుష్యరాగంపు • భవనములును

గలుగుకైలాసపట్నంబు • కరమువదలి
భక్తుండైనట్టినన్నెడ • బాయులేక
గాదెకుగ్రామవాసినై • గానబడుట॥ కాల॥ 27

సీ॥ భూదారవాశిష్ఠ • పుష్కరాప్తాగ్నేయ
కూర్మపద్మంబులు • కొందటికిని
వాయువామనభాగ • వతభవిష్యోత్తర
గురుశక్తిలైంగముల్ • కొందటికిని
మత్స్యమార్కండరా • మాయణభారత
గోవిందస్కాందముల్ • కొందటికిని
బ్రహ్మాండకైవర్త • పలువిధాలంకార
గ్రంధంబులందుల • గొందటికిని

భక్తిగల్గునునాకుని • పాదపద్మ
భక్తియేతప్పవేఱొక • భక్తిలేదు
సార్వకాలంబు నీపద • సాక్షిగాను॥ కాల॥ 28

సీ॥ కాలభృత్యులగుండె ♦ గాలంబునీపేరు
మృత్యుదేవతపాలి ♦ మృత్యుపదము
ప్రేతభూతపిశాచ ♦ భేతాళములకెల్ల
పక్కలోకత్తినీ ♦ పాదభక్తి
దుర్వారమదభూతి ♦ గర్వాంధులయినట్టి
ఖలులకునీసేవ ♦ కాటిత్రోవ
నెమ్మదినినుసదా ♦ నమ్మికొల్వనిమూఢ
మతులకునీధ్యాస మహితకాస

వగుసనీప్రాపు రిపులకు ♦ వాంతిభేది
ఘోరనరకంబునీపూజ ♦ కుమతులకును
పచ్చిగరళంబునీమూర్తి ♦ పామరులకు॥ కాల॥ 29

సీ॥ కనుతెఱ్ఱజేసినన్ ♦ క్షణములోనీరేడు
లోకముల్ భస్మంబు ♦ గాకపోనె
బలుబొమల్ ముడివేయ ♦ పరితప్తులై సుధా
ధాముదినేశులు ♦ తల్లడిలరె
నిట్టూర్పుగావింప ♦ నిల్వనేరకవేగ
హేమాద్రిశకలమై ♦ భూమిపడదె
యట్టహాసముజేయ ♦ హాయనితారకల్
నేలాలవలెనిల ♦ రాలిపడవె

చేతిశూలంబు ఝుళిపింప ♦ భీతిబొంది
చెలగునంభోధిసప్తముల్ ♦ గలయునింకి
చరణమార్గంబులైపోవె ♦ చంద్రమకుట॥ కాల॥ 30

సీ॥ ఇదిఘోరపాపము ♦ నెంచిమానగలేను
కనుధర్మమనిమెచ్చి ♦ నడువలేను
ఇదినింద్యమనితోచి ♦ వదలివేయగలేను
వెనపూజ్యమనియుగా ♦ వించలేను
ఇదిహానియనిచూచి ♦ మదినివంపగలేను
వేశ్రేష్ఠమనియుభా ♦ వింపలేను
బహుజన్మసంచిత ♦ ప్రారబ్ధమనుదొడ్డ
ముకుత్రాడుకుట్టినన్ ♦ మోసపుచ్చి

రమ్యకామితకంటకా ♦ రణ్యమందు
హృదయమనుచోరుఁడెలమితో ♦ నురికిలాగ
బాధపడలేకసిపాల ♦ బడితినయ్య॥ కాల॥ 31

సీ॥ గణుతింపరానిపా ♦ ల్కడలిరాణించెడు
ప్రకటతరంగమా ♦ లికలగాని
వర్ణింపలేని ♦ దుర్వారవర్షాకాల
హారిసద్వర్ష ♦ ధారాళిగాని
యెన్నశక్యమగా ♦ మిన్నెటితరగచా
ల్పులయందురాలుతుం ♦ పురలుగాని
లెక్కింపనోపని ♦ మిక్కుటంబై వెల్గు
లలితనక్షత్రజా ♦ లములుగాని

చెప్పిననుచెప్పవచ్చు యో ♦ చించిలెక్క
యద్భుతంబగుననీమహి ♦ మార్ణవంబు
నెంచనలవియెలేశంబు ♦ నేర్చితెన॥ కాల॥ 32

సీ॥ కాశ్మీరకరభోజ ♦ కరహాటమగధాంధ్ర
ఘూర్జరకర్ణాట ♦ ఘోటకుకుర
మత్స్యమాళవతుర్స్క ♦ మహారాష్ట్రవంగాంగ
కేరళసౌవీర ♦ శూరసేన
సింధుపాండ్యవిదేహ ♦ చేదిబర్బరసాళ్వ
కుంతలద్రావిడా ♦ వంతినిషధ
శుకవిదర్భకళింగ ♦ చోళబంగాళనే
పాళభూరిమరాట ♦ బహుళదేశ

తతులచేనొప్పునీధరా ♦ తలమునందు
నిండురేయెండ కాంతుల ♦ నీరసించి
పున్నమమవసనీకీర్తి ♦ వెన్నెలాయె॥ కాల॥ 33

సీ॥ బ్రహ్మవిష్ణుసురేశ ♦ ఫణిరాజసప్తాశ్వ
వార్థినందనవహ్ని ♦ వాయుసురలు
శాండిల్యవాశిష్ఠ ♦ మాండవ్యశుకశౌన
కాదిమహాత్ములౌ ♦ యాదిమునులు
ప్రమథనందీశ్వర ♦ బాణరావణచండి
భృంగిభైరవభక్త ♦ బృందమెల్ల
బాణమాఘమయూర ♦ బారవినన్నయ
భట్టుతిక్కనభోజ ♦ ప్రౌఢకవులు

నెవనినామసుధారస ♦ మెలమిగ్రోలి
మైహికాముష్మికంబుల ♦ కర్హులైరో
యట్టిమహానీయమూర్తి ♦ నిన్నాత్మదలతు॥ కాల॥ 34

సీ॥ జంభారిసతులు విం ♦ జామరంబులువీవ
దహనబింబాధరల్ ♦ దవిలిపాగడ
శమనకాంతామణుల్ ♦ విమలపాదుకలివ్వ
ధనదుసుందరులు సం ♦ దపులునడుప
గంధవాహాంగనల్ ♦ కైవారములుసేయ
వరుణకామినులు ♦ నివ్వాళులొసగ
గరుడగంధర్వ కి ♦ న్నర సిద్ధసాధ్యయ
క్షోరగస్త్రీలు ♦ హజారుగాయ
మణిమయంబైన పుష్పవి ♦ మానములను
నెక్కినిభక్తులేగదు ♦ చక్కదనము
జెప్పవశమా న వేవోళ్ళ ♦ శేషునకును॥ కాల॥ 35

సీ॥ దేవేంద్రభోగంబు ♦ ధిక్కరింతురుగదా
నిన్ను సేవించెడి ♦ నిఖిలజనులు
బ్రహ్మలోకసుఖంబు ♦ పరిభవింతురుగదా
నిన్ను సేవించెడి ♦ నిఖిలజనులు
హరిలోకవిభవంబు ♦ హాసింపరేగదా
నిన్ను సేవించెడి ♦ నిఖిలజనులు
నితరలోకసుఖంబు ♦ మతిదలంపరుగదా
నిన్ను సేవించెడి ♦ నిఖిలజనులు
సచ్చిదానంద కైవల్య ♦ సౌఖ్యజలని
ధిందుమైయొప్పు నిభక్త ♦ బృందమెల్ల
కల్పకాలంబులవముగా ♦ గడుపుదురహా॥ కాల॥ 36

సీ॥ శుక్తిసంపుటతతుల్ ♦ జూచిసాదరముతో
భ్రమసిరౌప్యంబని ♦ పట్టుమాడ్కి
మృగతృష్ణవీక్షించి ♦ మితిలేనిముదముతో
నుదకంబులనిభ్రాంతి ♦ బొందలుభంగి
తరుణివేషముదాల్చు ♦ పురుష న్నారయగని
వలచిప్రేలెడుమగ ♦ వానిరీతి
పాత్రస్థితంబైన ♦ బలుతైలమారసి
గోఘృతంబనితాగ ♦ గోరుకరణి

నిఖిలజనములు నినుగొల్వ ♦ నేరకన్య
వేలుపులగొల్చిరెంటికి ♦ గోలుపోయి
మోసపోవుచునున్నారు ♦ మోహనాంగ॥ కాల॥ 37

సీ॥ లక్ష్మణాగ్రజలస ♦ ల్లాఘవనిర్వక్ర
పటుతీవ్రశరముల ♦ పాయలిడక
దళితదోషాంధవి ♦ ధ్వంసియాకలశజు
పాణిపంకజముల ♦ బట్టులిడక
చటులబాహాబల ♦ శాలియాపక్షీంద్రు
పక్షవిక్షేపణ ♦ పాలుగాక
ప్రళయకాలాభీల ♦ ప్రజ్వలాద్భుతమహా
బాడబానలముచే ♦ బైలుపడక

నఖిలకల్యాణసుగుణ ♦ మణ్యాస్పదంబ
నంబరంగిన నీదుకృ ♦ పాంబురాశి
నభినుతింపగవశమెయా ♦ యజునికైన॥ కాల॥ 38

సీ॥ రజతాచలవిహార ♦ భుజగేంద్రకేయూర
గజదైత్య సంహార ♦ కావుమయ్య
శ్రుతిచతుష్టయఘోట ♦ సూర్యమిత్రకిరీట
గంగాజటాజూట ♦ కావుమయ్య
వ్యాఘ్రాసురాఖేట ♦ భవ్యవాచస్ఫోట
కమలాసనకరోట ♦ గావుమయ్య
నవమోహనాకార ♦ నగరాజసమధీర
కవిజనమందార ♦ గావుమయ్య

కామసందగ్ధశిఖినేత్ర ♦ గావుమయ్య
కామితార్థప్రదాయక ♦ గావుమయ్య
కమలగర్భాదిసురవంద్య ♦ గావుమయ్య॥ కాల॥ 39

సీ॥ సచ్చిదానందభా ♦ స్వస్వరూపుడవంచు
బ్రహ్మవాదులునిన్ను ♦ బ్రస్తుతింప
విష్ణువామనకృష్ణ ♦ విహగవాహనయంచు
వైష్ణవశ్రేణినిన్ ♦ వరుసగొల్వ
కైలాసగిరివాస ♦ కాలకంధరయంచు
శివమతస్థులునిన్ను ♦ జేరిమ్రొక్క
వారాహివైష్ణవీ ♦ నారాయణియటంచు
శాక్తేయులనయమ్ము ♦ సంస్తుతింప

నందఱికి నన్నిరూపులై ♦ యాదిదేవ
యిష్టకామ్యార్థఫలముల ♦ నిచ్చినట్టి
త్రిపురసంత్రాస జాహ్నవీ ♦ తీరవాస॥ కాల॥ 40

సీ॥ పచ్చిచర్మపుతిత్తి ♦ పైయుత్తరీయంబు
గబ్బుముటికిత్రోలు ♦ కట్టుబట్ట
కాలకోటివిషంబు ♦ కండచక్కఁజపాడి
మల్లెపూవులపాన్పు ♦ వల్లకాడు
తలపుఱ్ఱకంచంబు ♦ దయ్యాలతోఁబొత్తు
గేటుకావలిపెద్ద ♦ కాటుకుక్క
సందిటికడియంబు ♦ సందెబిచ్చపుజోలె
తాళిగట్టినయాలి ♦ దండుముండ

యిట్టిహీనతనడతగ ♦ లట్టినీవు
సార్వభౌమాధిపత్యంబు ♦ నిర్వహించి
జగములేలుట మిగులయా ♦ శ్చర్యకరము॥ కాల॥ 41

సీ॥ బ్రహ్మహత్యనొనర్చు ♦ పాపియైననుసురా
పానంబుసల్పిన ♦ పతితుఁడైన
కనకంబుహరియించు ♦ కడుకల్మషుండైన
గురుపత్నిగవయుకా ♦ పురుషుఁడైన
సతతంబుజీవహింస ♦ సలుచేయువాఁడైన
బుధులనిందించెడి ♦ యధముఁడైన
జననిజనకులను ♦ సాధించువాఁడైన
బాసతప్పినయట్టి ♦ దోసియైన

సాంధ్యకాలంబు నిత్యంబు ♦ శ్రద్ధతోడ
సురుచిరముగనిఁగన్నుల ♦ జూచెనేని
పాపములబాసి కైవల్య ♦ పదవిజెందు॥ కాల॥ 42

సీ॥ వీణారవంబుచే ♦ వేడ్కనిన్మెప్పింప
రాజీవభవుజన ♦ రాలగాను
వరవేణుపూరించి ♦ పరితోషమొందింప
వేయుగన్నులుగల్గు ♦ వేల్పుగాను
భరతశాస్త్రప్రౌఢి ♦ పరితృప్తిఁబొందింప
నాల్గుమోములుగల ♦ నలువగాను
దతమృదంగాదివా ♦ ద్యములచేసలరింప
ప్రవిమలకాంచనాం ♦ బరుడగాను

హీనమనుజుండ జ్ఞానవిహీనమైన
పాదయుగళంబు గల్గిన ♦ పశువునయ్య
పారిపోకుండనన్నుగా ♦ పాడవయ్య॥ కాల॥ 43

సీ॥ ఆదిభిక్షుండవీ ♦ వంచుబల్కుటగాని
యన్నపూర్ణమ్మనీ ♦ యాలిగాదె
వృషభవాహనుడంచు ♦ మిషపెట్టుటకాని
సరిలేనివేదముల్ ♦ హరులుగావె
భూతనాయకుడని ♦ పుడమిబల్కుటకాని
ప్రమథాళికెల్లను ♦ బలివిగావె
బడిదిగంబరుడని ♦ ప్రజలుపల్కుటకాని
మారనిర్జితనుకు ♦ మారిగావె

లోకులీరీతినిన్ననసే ♦ కగతుల
తప్పగాబల్కినికీర్తి ♦ చెప్పకొంద్రు
గానినీశక్తి యెట్టిదో ♦ గానలేరు॥ కాల॥ 44

సీ॥ మునితల్లజుండు మృకం ♦ డునిసూతినీకాత్మ
బంధుపుఁడాయేమి ♦ భవ్యచరిత
ప్రబలులైనట్టినీ ♦ ప్రమథబృందంబునీ
స్నేహితులాయేమి ♦ శేషభూష
బాహువిక్రముఁడైన ♦ బాణాసురుండుని
న్నేలువాఁడాయేమి ♦ కాలకంఠ
భువనప్రఖ్యాతిపెం ♦ పొందుపార్థుండునీ
ప్రాముఖ్యుఁడాయేమి ♦ పార్వతీశ

ఇట్టివారలనేకుల ♦ పట్టి బ్రోచి
నెమ్మినీపాదకమలముల్ ♦ నమ్మియున్న
నన్నువిడనాడ నీకెట్టి ♦ న్యాయమయ్య॥ కాల॥ 45

సీ॥ శ్రీసదాశివనిన్ను ♦ జేరినమస్కృతుల్
సేయంగమోపిన ♦ శిరముశిరము
ఫాలాక్షునిన్నడ ♦ బాయకవేడ్కతో
మననంబుజేసెడి ♦ మనముమనము
కాలకంధరనీదు ♦ లీలావిశేషముల్
సతతమాలించెడి ♦ శ్రుతులు శ్రుతులు
కైలాసవాసనీ ♦ ఘనపాదకంజముల్
నెరనమ్మిపూజించు ♦ కరముకరము

కంధితూణీరనినుజూచు ♦ కనులు కనులు
సదమలాకార నినుపొందు ♦ పదము పదము
జాహ్నవీలోలనినుగొల్చు ♦ జన్మజన్మ॥ కాల॥ 46

సీ॥ మహినిదుర్లభమైన ♦ మానుషజన్మంబు
సంభవించుటగొప్ప ♦ సార్థకంబు
సంభవించుటయందు ♦ సాధువర్తనమైన
పురుషవర్యుండౌట ♦ నిరతనంబు
పురుషవర్యుండైన ♦ భువని ఖ్యాతిమహా
యగ్రకులుండౌట ♦ యద్భుతంబు
యగ్రకులీనులో ♦ హర్షశోకము లేని
విమలవిజ్ఞానౌట ♦ వేదితంబు
విమలవిజ్ఞానిలోనిన్ను ♦ వేడ్క మీర
నమ్మికొల్చిన యవ్వాడె ♦ నరుడుగాని
లేనివారెల్లభూమిలో ♦ లేనివారు॥ కాల॥ 47

సీ॥ పురుషునకు వర్షల్లు ♦ పూర్వపుణ్యముకొద్ది
వసుధపై నూఱుసం ♦ వత్సరములు
శతవర్షములలోన ♦ సగబాలుహరియించు
వరసుషుప్త్యాదియ ♦ వస్థలందు
సగబాలులోనాల్గు ♦ సమభాగముల్గాంచు
బాల్యయవ్వనమధ్య ♦ వార్ధకములు
నాటపాటలచేత ♦ నాదికాలము బాయు
స్త్రీలోలుడైవయ ♦ స్సెగుకొంత
నడిమిదశపుచ్చు సంసార ♦ నటనమందు
చిత్తవైకల్యమొదవును ♦ చిట్టచివర
కొక్కనాడైననీకుతా ♦ మ్రొక్కడయ్యె॥ కాల॥ 48

సీ॥ గాలిలో దీపంబు ♦ బోలిన దేహంబు
సుస్థిరంబని నమ్మి ♦ సొగసు మీరి
దారుణ మోహాంధ ♦ కారపూరితుఁడనై
వారివర్తనములు ♦ వదలి వేసి
పంచమహాతీవ్ర ♦ పాతకాంభోరాశి
మగ్నుండనౌచునై ♦ మరచి క్రొవ్వి
చటుల కౌటిల్య సం ♦ ఘటిత చిత్తుండనై
మత్కులాచారముల్ ♦ మంటగలపి

కన్నుగానక తిరిగెదు ♦ నన్ను జూచి
కత్తి నూఱుచునున్నాఁడు ♦ కాలుఁడదుగో
పార్వతీనాథ వేగ కా ♦ పాడవయ్య॥ కాల॥ 49

శీ॥ ఈశోక దావాగ్ని ♦ నేతీరు నార్పుదు
నీకృపారసవృష్టి ♦ నెగడ వేని
యీమోహజలనిధి ♦ నేగతి దాటుదు
నీప్రాపునావయై ♦ నిలువ దేని
యీదరిద్రధ్వాంత ♦ మేభంగి నడతును
నీచూడ్కి చంద్రికల్ ♦ నిగుడ వేని
యీమృత్యుపాశంబు ♦ నేలీల గడతును
నీయండ కవచమై ♦ నిండ వేని

జేరి నీయాజ్ఞ సుంతైన ♦ మీరి యొక్క
నిమిషమాత్రంబు నేసింక ♦ నిర్వహించ
పార్వతీనాథ నీపాద ♦ పద్మసాక్షి॥ కాల॥ 50

సీ॥ దేవతావకభూరి ♦ కోవెలకరుదెంచి
వదలిపోరాదునా ♦ పదయుగంబు
నగరాజనిలయని ♦ నామామృతముగ్రోలి
కోరదేరుచినిమ ♦ చ్చారుజిహ్వ
ఫాలాక్షభవదీయ ♦ పావనాకృతిజూచి
కనదన్యముమదీయ ♦ కనులజంట
మహనీయమైన యు ♦ ష్మత్కథలాలించి
వినదువేరొకటినా ♦ వీనుగవయు

భక్తమందార నినుదక్క ♦ పరులవేడ
బుద్ధియోపదు త్రికరణ ♦ శుద్ధిగాను
పార్వతీనాథ నీపాద ♦ పద్మసాక్షి॥ కాల॥ 51

సీ॥ గంగాకళత్రనీ ♦ కరుణనాపైయుండ
వెఱతునాదహనుని ♦ వేడిమిగకు
గరుడాంకమిత్రనీ ♦ మరుగునేజేరంగ
వెఱతునా కాలాహి ♦ విషమునకును
భూతాధిపతినీదు ♦ ప్రీతినాయందుండ
వెఱతునా పైశాచ ♦ వేదనలకు
మృత్యుసంహారనీ ♦ దృష్టినాపైబర్వ
వెఱతునా శమనుని ♦ భీరములకు

భవ్యచారిత్ర నీవునా ♦ పాలగలుగ
వెఱతునా నేను బ్రహ్మాది ♦ వేలుపులకు
పార్వతీనాథ నీపాద ♦ పద్మసాక్షి॥ కాల॥ 52

సీ. నీరదప్రకరంబు ♦ నెమ్మినాశించునా
చాతకవ్యూహంబు ♦ భాతిభువిని
చారురాకాచంద్ర ♦ చంద్రికలర్థించు
ప్రమదచకోరాళి ♦ పగిది ధరణి
లోకబాంధవురాక ♦ వీకనిరీక్షించు
చక్రవాకంబుల ♦ సరణిఁ యిలను
మధురసభరితమా ♦ మాకందములగోరు
ఘనకీరవారంబు ♦ గతి ధరిత్రి

యీశ భవదీయసత్కృపా ♦ వేశమునకు
చాలనాకొనిచేతులు ♦ సాచుచుంటి
పార్వతీనాథ నీపాద ♦ పద్మసాక్షి॥ కాల॥ 53

సీ॥ స్మృతిదప్పిధృతిదూలి ♦ శతవర్షమ్ములునిండి
భ్రమగప్పి పుడమిపై ♦ బడకమున్నె
ఘనవాతపైత్యసం ♦ ఘటితశ్లేష్మంబు
వడిజుట్టిగళములో ♦ బడకమున్నె
శ్వాసనిరోధించి ♦ చపలత్వమునుబొంది
పలువిధంబులబాధ ♦ పడకమున్నె
తవిలిదారాసుతా ♦ త్మజులు జుట్టునుముట్టి
పైబడి కడుదుఃఖ ♦ పడకమున్నె

పాశహస్తులచేబట్టు ♦ బడకమున్నె
పంచభూతంబులలసట ♦ బడకమున్నె
నిన్ను వర్ణింతునిప్పుడే ♦ సన్నుతాంగ॥ కాల॥ 54

సీ॥ రంగత్స్వతటినీత • రంగసీకరసిక్త
శ్వేతప్రభాజటా • శ్రేణితోడ
వరముఖాంభోజాత • దరహాసచిహ్నిత
లాలితాధరకిస • లయముతోడ
ధృతతాళరవవిజృం • భితఖేలసంచల
ద్వితతమహాబాహు • లతలతోడ
దేహార్ధశైల పు • త్రీరూపవిభ్రమో
దితలసద్ఘనకళా • వితతితోడ
కమలగర్భాదిదేవసం • ఘములతోడ
ప్రణుతగాంధర్వవిస్తర • ఫణితితోడ
నిత్యతాండవమొనరించు • నిన్నుదలంతు॥ కాల॥ 55

సీ. లేశంబునీభక్తి • లేనిమహాపాపి
యుండెనేమి చిదాగ్ని • మండెనేమి
క్షణమాత్రమైననీ • స్మరణసేయనిలోభి
పుట్టనేమియుతండు • గిట్టనేమి
కలనైననీమూర్తి • కనులజూడనిశుంఠ
యేలెనేమీభూమి • రాలెనేమి
పగనైననిన్నాది • పలుకనేరనిజోగి
చతికెనేమెన్నాళ్ళు • బ్రతికెనేమి
పార్వతీనాథ నినుదక్క • పరులవేడు
భాగ్యహీనుండుసతతంబు • బ్రతికియుండి
చారుచైతన్యమొందిన • శవముగాదె॥ కాల॥ 56

సీ. పునుకకంచముబట్టి ♦ భూతిపూతలుపెట్టి
బిచ్చమెత్తుటనీకు ♦ ముచ్చటాయె
తలనెఱుల్ జడగట్టి ♦ పులితోలుమొలగట్టి
పరులగొల్వగనీకు ♦ మురిపెమాయె
మగువజంకనుబెట్టి ♦ నురియూదబోగొట్టి
యిల్లిల్లుజొరనీక ♦ చెల్లిపోయె
నాగుబాములబట్టి ♦ నఖశిఖంబులజుట్టి
సంచరించుటనీకు ♦ చక్కనాయె
నేర నీచర్యఁజూడంగ ♦ నద్భుతంబు
సంభ్రమంబున భువనర ♦ క్షణముసేయు
ప్రభుడవీవయ్యు యిట్లుండ ♦ బాడియౌనె॥ కాల॥ 57

సీ॥ పదునాల్గుభువనముల్ ♦ పద్మాసనుండవై
నిర్మించువాడవు ♦ నీవకావె
నిఖిలలోకములెల్ల ♦ నీరజాక్షుండవై
బ్రోవధీరుండవు ♦ నీవకావె
సర్వప్రపంచంబు ♦ శక్తియుతుండవై
యేపడంచుఘనుండ ♦ వీవకావె
జగములగలభూరి ♦ జంతుసంతతికెల్ల
భావింపగాదిక్కు ♦ నీవకావె
యన్ని పరికించ దేవనీ ♦ కన్న వేరు
మించుదైవంబెచటలేడ ♦ టంచుభువిని
నొప్పు శ్రుతులెల్ల ఘోషింపు ♦ చున్నవహహా॥ కాల॥

సీ॥ ఏకాంగినాచు నే • నేగుదెంచెడు వేళ
ఫాలాక్షునన్నుగా • పాడవయ్య
మహితమైతగునవ • మానమొందెడివేళ
ఫాలాక్షునన్నుగా • పాడవయ్య
పూనినాదగుప్రాణి • హానిగల్గెడు వేళ
ఫాలాక్షునన్నుగా • పాడవయ్య
యితరంబులైనబల్ • వెతలుజెందెడు వేళ
ఫాలాక్షునన్నుగా • పాడవయ్య
యెప్పుడైనను గంటికి • రెప్పవలెను
పార్వతీనాథ నన్నుగా • పాడ వేని
నిమిషమైనను యీభువి • నిర్వహించ॥ కాల॥ 59

సీ॥ ఏదేవుభవనంబు • దేదీప్యమానమై
నిఖిలవైభవముచే • నెగడుచుండు
నేవేల్పునాలయం • బెప్పుడువీక్షింప
కరమొప్పగన్నుల • కరవుదీరు
నేమహాత్మునివాస • మెల్లయప్పుడుభూరి
భక్తసంఘంబుచే • ప్రజ్వరిల్లు
నేశాశ్వతునిగృహం • బేప్రొద్దుబాయని
ఘంటానినాదముల్ • గల్గుచుండు
జగతి నెవ్వానికో వెల • చర్చసేయ
నిత్యనైవేద్యదీప సం • దీప్తిచేత
తేజరిలునట్టి నీమమం • దిరముదలతు॥ కాల॥ 60

సీ॥ అనయంబుయుష్మదీ ♦ యార్చనసేయుట
పురజనుల్ కొనియాడు ♦ కొఱకుగాదు
సతతంబునినువేడ్క ♦ సంస్మరించుటలెల్ల
పుడమిలో దగుప్రొద్దు ♦ బోకగాదు
బహుదినంబులునీదు ♦ పాదముల్ గొలుచుట
ప్రాకటముగ బనుల్ ♦ లేకగాదు
వేమాఱుచేసాచి ♦ వేడుటమదినిన్ను
పృథుజీవనము లేని ♦ విధముగాదు
సారమొక్కింత లేని ♦ సంసారజలధి
నీద దరిలేక నమ్మినీ ♦ పాదయుగము
కొల్చుటేగాక ♦ వేరొక్క కోర్కె లేదు॥ కాల॥ 61

సీ॥ కాబోలునియ్యది ♦ కమ్మనికలకండ
కలకండకీతీపి ♦ గలదెభువిని
కాబోలునిదియు శృం ♦ గారసుధానిధి
పృథుసుధానిధికింత ♦ మధురమేది
కాబోలునిదియుజొ ♦ క్కపు జుంటిపూదేనె
పూదేనెకీరుచి ♦ బోల్పదగునె
కాబోలునిదిమేలి ♦ కమ్మమామిడిపండు
మావికినిట్టిక ♦ మ్మదనమేడ
జగతినిదియేమికాబోలు ♦ చర్చసేయ
పార్వతీనాథ నీనామ ♦ ఫలముగాక
మహిని తక్కినవాటికీ ♦ మధురమేది॥ కాల॥ 62

సీ॥ నను బ్రోవకున్న ♦ నన్యాయమంతయు నీదె
శరణన్న వారిని ♦ సైచరాదె
పలుమారు నాతోడ ♦ బాస సేయగ లేదె
యార్తరక్షకుడన్న ♦ కీర్తిపోదె
మొఱలిడి ప్రార్థించ ♦ మోసపుచ్చుట కాదె
కామారి మది యింత ♦ కారు చేదె
యిటుల శ్రమలు పెట్ట ♦ యిది నీకు మర్యాదె
కోడిగము కాదు నా ♦ తోడ వాదె

కల్లగాదయ్య నాభార ♦ మెల్ల నీదె
దయను నన్నేలి రక్షించు ♦ తప్పునాదె
చేతగాదన్న లోకము ♦ చెప్పుకోదె॥ కాల॥ 63

సీ॥ చెలికాడు చూడగా ♦ చెడ్డమాయలవాడు
విఘ్నకారి నీ ♦ పెద్దకొడుకు
జగడాలచిరి నీ ♦ చక్కనిజవరాలు
మహితపాషాణంబు ♦ మామగారు
నెఱనిశాటుడుగదా ♦ నీతలపైవాడు
భూతకంటకుడు ♦ ముంజేతివాడు
కంటనుగలవాడు ♦ మంటగక్కెడువాడు
జేరనీయడు వద్ద ♦ జీతగాడు

నిట్టి పరివారమెల్ల నీ ♦ చుట్టుగలిగి
బూటకము జేసి నీదగు ♦ బుద్ధిమార్చి
దాసులనుబట్టి వేధించ ♦ దలచినారు॥ కాల॥ 64

సీ॥ నీపదాంభోరుహ ♦ నిజభక్తియనుచంద్రి
కల నాదుపాపాంధ ♦ కారమడఁగ
రహినినీదగు కృపా ♦ రసమనునావచే
గడిదిసంసారాబ్ధి ♦ గడవగంటి
నభవనీయనురాగ ♦ మనుసుధావృష్టిచే
దీనసంతాపంబు ♦ దీర్పగంటి
నీమంత్రజపమను ♦ నిర్మలౌషధిచేత
శైవకైవల్యంబు ♦ జాలగంటి

దిక్కునీవంటి నోరులకు ♦ మ్రొక్కనంటి
యెంచవలదంటి నన్నుర ♦ క్షించమంటి
నెమ్మిమ్రుక్కంటి నిన్ను నే ♦ నమ్మియుంటి॥ కాల॥ 65

సీ॥ పార్వతీపతినిన్ను ♦ భజియించెడునతండు
కోపియైనను మహా ♦ పాపియైన
శ్రీసదాశివనీదు ♦ చింతనాసక్తుండు
దీనుఁడైనను బుద్ధి ♦ హీనుడైన
ఫాలాక్షభవదీయ ♦ పదపద్మసేవ్యుండు
తులువయైననుదొడ్డ ♦ పలువయైన
భూతేశయుష్మత్ప ♦ పూజానురక్తుండు
జారుడైనను హేమ ♦ చోరుడైన

నిష్టకామ్యార్థఫలముల ♦ నిహసుఖంబు
లందిపరమందునీదగు ♦ మందిరంబు
జొత్తురనుచును శ్రుతులు ♦ చెప్పెత్తనహాహా॥ కాల॥

సీ॥ కలపంబుపునుగుశ్రీ ♦ గంధంబుజవ్వాజి
సారమైనట్టిప ♦ న్నీరుబుష్ప
పచ్చనికర్పంబు ♦ పలుకులవీడెమ్ము
కనకపంజర శారి ♦ కారవంబు
వినుతమాణిక్యోరు ♦ ఘనదీపపంక్తియు
పాంకమహాహంసప ♦ ర్యంకములును
భువనమోహనమైన ♦ పూవులపందిళ్ళు
లాలితవరభర్మ ♦ డోలికలును
బరగుభవదీయకేళికా ♦ భవనమందు
పార్వతినిగూడి సంతోష ♦ భరితమతిని
నిందువేడుక గ్రీడించు ♦ నిన్నుదలంతు॥ 67

సీ॥ కాబోలునిదిమహా ♦ ఖండమహాక్షేత్రంబు
కాదుబో దక్షిణ ♦ కాశిగాని
కాబోలునిదిమహా ♦ ఖర్వమహావాహిని
కాదు సౌమ్యాది ♦ జహ్నుకన్యగాని
కాబోలునిదిమహా ♦ గాంగేయశిల్పికల్
కాదుబో శివలింగ ♦ గణముగాని
కాబోలునిదిపుణ్య ♦ కలితమహాఘట్టంబు
కాదుబో మణికర్ణి ♦ కయగుగాని
యచట విశ్వేశ్వరుండవై ♦ యలరుచుండి
యిచటవాలేశ్వరుండవై ♦ యచలమతిని
వెలసితివిగాని నీకన్న ♦ వేరులేదు॥ కాల॥ 68

సీ॥ నిన్ను వినాయూఁగ ♦ మున్నాఁడొనర్చిన
దక్షుఁడేపాటియీ ♦ ధరణినేలె
నానాఁడుమార్గాని ♦ యలరుటమ్ములనేసి
పంచబాణుండేమి ♦ బ్రతుకుగాంచె
గర్వించిమార్గాన్న ♦ గంధసింధురదైత్యుఁ
డెన్నాళ్ళుభూమిపై ♦ జెన్నుమీరె
తపమాచరించినీ ♦ కపరాధమొనరించి
భస్మదైత్యుండేమి ♦ ప్రబలియుండె
నేలచరియించు స్వల్ప పి ♦ పీలికాది
ధాతపర్యంతమున్న యీ ♦ భూతకోటి
నిన్నువిడనాడి ప్రాణముల్ ♦ నిలుపగలదె॥ కాల॥ 69

సీ॥ ఆశ్రితకోటిక ♦ ల్హారరాకాచంద్ర
ప్రవిమలసద్భక్త ♦ పారిజాత
దీనజనాంభోజ ♦ దినకరసంకాశ
కాళీముఖోద్యాన ♦ ఘనవసంత
బుధమనఃకాసార ♦ పృథుతరకలహంస
దాససారంగనా ♦ ధఘనజలద
భాగీరథీధృశ ♦ పంజరరాచిల్క
నిగమమహారణ్య ♦ నీలకంఠ
చారుతరదీప యుపనిష ♦ త్సారరూప
సత్కృపామూర్తి ♦ దేవతాచక్రవర్తి
దళితసుజనార్తి నిఖిలస ♦ ల్లలితకీర్తి॥ కాల॥ 70

సీ॥ నూరుపిల్పులకైన ♦ మారుపల్కవదేమి
కోపమో నే జేయు ♦ పాపమేమొ
కాళ్ళపైబడిన క్రీ ♦ గంటజూడవదేమి
మర్మమో మత్పూర్వ ♦ కర్మమేమొ
యాకొని ప్రార్థింప ♦ నాలకించవదేమి
శీలమో నాజన్మ ♦ కాలమేమొ
కరమెత్తి మ్రొక్కిన ♦ కనికరించవదేమి
భారమో మామక ♦ నేరమేమొ

ఏమిదరిజిక్కు సీకనునా ♦ కెవరుదిక్కు
నెవని సేవింతు నమ్మినే ♦ నెవనిగొల్తు
నెవనిపాలౌదు నెవనినే ♦ నాశ్రయింతు॥ కాల॥ 71

సీ॥ ప్రణమిల్లవలదెసీ ♦ పదసరోజములకు
కరముమీరశిరంబు ♦ గలఫలంబు
నర్చింపవలదెసీ ♦ యభినవోన్నతమూర్తి
నలరారుకరములు ♦ గలఫలంబు
స్మరియింపవలదెసీ ♦ సురుచిరచరితంబు
చెలువొందునాలుక ♦ గలఫలంబు
భావింపవలదెసీ ♦ వరగుణపుంజముల్
ఇలనుసీనరజన్మ ♦ గలఫలంబు

చెలగివీక్షింపవలదెసీ ♦ యలఘుతేజ
మలమిరాజించుకన్నులు ♦ గలఫలంబు
గానివన్నియు కాటికే ♦ గలఫలంబు॥ కాల॥ 72

సీ॥ జాబిల్లి వలెనన్ను ♦ సతతంబు సంప్రీతి
శిరమున నిడనవ ♦ సరములేదు
శేషాహివలెనన్ను ♦ చెలఁగి మక్కువతోడ
నురమందునిడనవ ♦ సరములేదు
గిరిజవోలికనన్ను ♦ వరశరీరమునందు
సగముబంచిడనవ ♦ సరములేదు
హవ్యవాహనురీతి ♦ హర్షంబుతో నన్ను
చక్షులనిడనవ ♦ సరములేదు

పార్వతీనాథనీపాద ♦ పద్మసన్ని
ధానమందున దాసాను ♦ దాసుఁడనయి
చెలఁగి సతతంబునన్నుండ ♦ జేయుమయ్య॥ కాల॥ 73

సీ॥ రహిమీరచంద్రార్క ♦ గ్రహణకాలమునందు
పసిడిగోవులనిచ్చు ♦ ఫలశతంబు
గంగాప్రయాగస ♦ ఘట్టంబులందున
పలుమారునివసించు ♦ ఫలశతంబు
వరభక్ష్యభోజ్యసం ♦ భరితాన్నదానముల్
పదివేలకొసఁగిన ♦ ఫలశతంబు
మేరుతుల్యంబైన సారగాంగేయంబు
బ్రాహ్మలకర్పించు ♦ ఫలశతంబు

పరగనివియెల్ల నీనామ ♦ ఫలసహస్ర
సంఖ్యకెనగావటంచునీ ♦ జగతియందు
నున్న శ్రుతులెల్ల ఘోషింపు ♦ చున్నవహహా॥ కాల॥

సీ॥ శ్రీమేనకాసుతా ♦ చిత్తసారసభృంగ
యహిరాజభూషణా ♦ యతసితాంగ
గర్వితాంధక దైత్య ♦ కాసారసారంగ
రాకాసుధాకర ♦ రవిరథాంగ
పంచసాయకనవ ♦ పంకజమాతంగ
కఠినపాతకసము ♦ త్కటవిభంగ
ఘనవిపద్గాఢాంధ ♦ కారబాలపతంగ
భల్లానరాట్సుతీ ♦ వరభుజంగ

ధృతవియద్గంగ పాణిసం ♦ భృతకురంగ
రహితదుస్సంగ ధవళగో ♦ రాట్తురంగ
యంబుధినిషంగ భూరిద ♦ యాంతరంగ॥ కాల॥ 75

సీ॥ ఇందుకోటిప్రభా ♦ సుందరాంచితవేష
సౌజన్యమధురభా ♦ షావిశేష
వాతాశనోదగ్ర ♦ వక్షస్స్థిత విభూష
సారభేయాంచిత ♦ సన్మనీష
యమలశీర్షాగ్రవి ♦ యద్వాహినీఘోష
హారదుష్కరమహా ♦ ఘోరదోష
దేహార్ధభాగసం ♦ దీపితవరయోష
గంధసింధురదైత్య ♦ గర్వశోష

సతతసంతోష ♦ బ్రహ్మవత్సరనిమేష
భండనోత్రోక్షభీకరో ♦ ద్దండపోష
సంస్తుతాశేష జనసంఘ ♦ సత్ప్రదోష॥ కాల॥ 76

సీ॥ మౌనీంద్రసదమల ♦ మానససంచార
పరమదయారస ♦ పారవార
శ్రితజనానూనకా ♦ మితజనమందార
దుర్మదాసురసంఘ ♦ దుర్నివార
బ్రహ్మాండమండల ♦ ప్రకరహృత్పరిస్ఫూర
నిఖిలామరస్తోత్య ♦ నిగమసార
ప్రబలబాహాటోప ♦ ప్రమథాది పరివార
వందితాఖిలలోక ♦ వరకుమార

శరధితూణీర విషయసం ♦ సారదూర
కవిజనోద్ధారభీమసం ♦ గ్రామశూర
నాగమంజీరకైలాస ♦ నగవిహార॥ కాల॥ 77

సీ॥ శారదేందుసహస్ర ♦ సంకాశశుభగాత్ర
జాతవేగోరుప్ర ♦ జ్వలితనేత్ర
విపుల తేజోలస ♦ త్కపటనాటకసూత్ర
ప్రవిమలానంత స ♦ ద్బ్రహ్మసూత్ర
కమలసంభవశీర్ష ♦ విమలభిక్షాపాత్ర
నిర్మితాఖిలలోక ♦ నిమిషమాత్ర
ప్రమథాభినుతశీల ♦ భక్తసంఘస్తోత్ర
దళితారి హృద్భ్రమ ♦ దండయాత్ర

శ్రీనిభశ్రోత్ర సంతత ♦ దీనపాత్ర
నిర్జనక్షేత్రసంచార ♦ నియమరాత్ర
నిలయసద్గోత్ర వందిత ♦ నిఖిలశాస్త్ర॥ కాల॥ 78

సీ॥ రాగదోషవిహీన ♦ రంజితగుణశీల
ప్రవిమలానంత స ♦ ద్భక్తపాల
చటులయోగాంచిత ♦ వటమహీరుహామూల
బుధజనానూనసా ♦ హృదయలోల
కంఠమూలోదగ్ర ♦ ఘనవిషానలసీల
చారుసింధురదైత్య ♦ చర్మచేల
ప్రబలభీకరమహా ♦ పాతకనిర్మూల
హస్తవిన్యస్తప్ర శస్తశూల
నిత్య హృత్ఖేలప్రణుత ము ♦ నీంద్రజాల
భవవిఖనకీల విపులకృ ♦ పాలవాల
మహితకాకోల మాణిక్య ♦ మహితమాల॥ కాల॥ 79

సీ॥ సీతాంశుడేవాని ♦ శీర్షాగ్రమునమించు
కమనీయకేతకీ ♦ గర్భదళము
యనిలాప్తుడేవాని ♦ ఘనపాలతటివెల్గు
చెలువొందుకాశ్మీర ♦ తిలకరేఖ
వాసుకియేవాని ♦ వక్షమ్మునంగ్రాలు
హీరసన్మణిమ ♦ యహారవల్లి
వృషభరాజేవాని ♦ విపులతేజోజాత
జవసత్వనైపుణ్య ♦ సైంధవంబు
జగతినేవానిసతతంబు ♦ జనపదంబు
పెక్కుభంగుల సేవించి ♦ మ్రొక్కులిడునో
యట్టిదైవంబునన్ను చే ♦ పట్టుగాక॥ కాల॥ 80

సీ॥ గంగాతరంగసీ ♦ కరసిక్తుండగునీకు
నేనిచ్చు విమలార్ఘ్య ♦ నీరమెంత
బాలచంద్రకళావి ♦ భాసితుండగునీకు
భక్తి నేనొనరించు ♦ పాద్యమెంత
భువనవిఖ్యాతసం ♦ పూజ్యుండవగునీకు
మత్కృతార్చనలఘు ♦ మహిమయెంత
రాజారాజాప్తుడై ♦ రంజిల్లుభువినీకు
పరగ నేనర్పించు ♦ భాగ్యమెంత

యనఘ యెవ్వారలైనకొం ♦ డంతవారి
కెంచికొండంత ప్రతిపూ ♦ జించగలరె
తృణము మేరువటంచునన్ ♦ కృపనుజూడు॥ కాల॥ 81

సీ॥ చరియించు నెవ్వాడు ♦ పరిపూర్ణతత్వార్ధ
హర్మ్యాగ్రములయందు ♦ నహరహంబు
భరియించు నెవ్వాడు ♦ బహుళప్రపంచంబు
జఠరగోళంబున ♦ సాదరమున
హరియించు నెవ్వాడు ♦ నఖిలభూతగణంబు
నిమిషమాత్రంబున ♦ నీటముంచి
ధరియించు నెవ్వాడు ♦ శరణాగతత్రాణ
బిరుదుడాపలి కాల ♦ పిక్కటిల్ల

జగతి నెవ్వాని తేజంబు ♦ శాశ్వతముగ
రవిసుధాకరముఖనవ ♦ గ్రహములకును
భాసకంబయ్యె నేనట్టి ♦ భవ్యుదలంతు॥ కాల॥ 82

సీ॥ ఎవ్వఁడువర్తించు ♦ నెల్లభూతములందుఁ
బూసలయందుండు ♦ బొందుపోల్కి
నెవ్వనిశక్తిచే ♦ నీరేడులోకముల్
జననవృద్ధిలయంబు ♦ జరుగుచుండు
నెవ్వనిచింతింతు ♦ రేకాగ్రచిత్తులై
పరమార్థవిదులుహృ ♦ త్పద్మమందు
నెవ్వఁడువిలసిల్లు ♦ నిదియెల్లదానయ్యు
నేమియుదాఁగాక ♦ నితరుఁడగుచు

పరగ నెవ్వాఁడు నామరూ ♦ పక్రియావి
రహితుఁడయ్యును జగముల ♦ రాత్రిబగలు
సంచరించెడి ధన్యు నే ♦ సంస్మరింతు॥ కాల॥ 83

సీ॥ వనదుర్గచంద్రికా ♦ వైభవంబగుగాదె
నిన్ను సేవించని ♦ నీచుపదవి
సతతంబువితతమా ♦ మృతదేహమగుగాదె
నీమూర్తిగాంచని ♦ నీచుబ్రతుకు
పరిగనిర్భిన్నదు ♦ ష్పాషాణమగుగాదె
నిన్ను జింతించని ♦ నీచుమనము
గురుదగ్ధపాదప ♦ కోటరంబగుగాదె
నిన్ను స్మరించని ♦ నీచుజిహ్వ

రూఢితావకపాదస ♦ రోజగంధ
రమ్యరససార మెరుగని ♦ బ్రహ్మవేది
పావనుండైన వైతరణి ♦ పాలుగాఁడె॥ కాల॥ 84

సీ॥ కటివిరాజితగంధ ♦ గజచర్మశాటిపై
వితతకాంచీగుణ ♦ ద్యుతులెసంగ
తామ్రకోమలసమే ♦ తంబులౌజటలపై
ఖండేందుకుసుమంపు ♦ కాంతులలర
సాంద్రశరశ్చంద్ర ♦ చంద్రికాధవళాంగ
భాగంబుపై చిత్ర ♦ వసనమమర
కందుజెందసుధా ♦ కరునేలుమొగముపై
మురువంపునగవులు ♦ మొలకలెత్త

మహితయోగీంద్ర విలసిత ♦ మానసాబ్జ
సంస్థితానంత కమనీయ ♦ చరణకంజ
భాసురానూనతాండవ ♦ ప్రౌఢిదలంతు॥ కాల॥ 85

సీ॥ దివ్యమణిస్తంభ ♦ దీప్త్యపహాసితస
ల్లలితసూనవిలాస ♦ మిళితమైన
హాటసిలశకలవి ♦ స్ఫురితనూతనశాత
కుంభకుంభినినాద ♦ గుణితమైన
ఘనపద్మరాగసం ♦ ఘటితవినిర్మల
సాలభంజికజాల ♦ సాంద్రమైన
రతనాల జాలీల ♦ రంధ్రనిర్గతసార
కర్పూరధూమసం ♦ కలితమైన

ధవళరాడ్ఢంసతూలికా ♦ తల్పమందు
నతులచాతుర్యవతియగు ♦ సతినిగూడి
నిండువేడుకభోగించు ♦ నిన్నుదలంతు॥ కాల॥ 86

సీ॥ దోసిలొగ్గినవాని • గాసిలి పెట్టుట
　　　　　　ఖాడిగాదురనీకు • ఫాలనేత్ర
మన్నించుమనువాని • చిన్నిచూపులుజూడ
　　　　　　గొప్పగాదురనీకు • కువలయేశ
నీవెదిక్కనువాని • బ్రోవలేకుండుట
　　　　　　పరువుగాదురనీకు • పంచవదన
కాపాడుమనువాని • చేపట్టకుండుట
　　　　　　సరియుగాదురనీకు • చంద్రమకుట

　　మున్ను నాకొన్న భక్తుల • కన్నమిడక
　　పరులకొసగిన వరభక్ష్య • పాయసములు
　　భాగ్యవంతులకిడుపైడి • పగిదిగాదె॥ కాల॥ 87

సీ॥ బంటుపంతములాడి • పలుమారుసాధించ
　　　　　　నీసరివాడనా • నీలకంఠ
నిరతంబు నినుజూచి • నిష్ఠురోక్తులుబల్క
　　　　　　నీసరివాడనా • నీలకంఠ
పరిపరివిధముల • పౌరుషంబులుజూప
　　　　　　నీసరివాడనా • నీలకంఠ
కలకాలమీరీతి • చలమునాపైబూన
　　　　　　నీసరివాడనా • నీలకంఠ

　　పరగనీభంగి పిచ్చుకపైన • కఠిన
　　మైనబ్రహ్మాస్త్రమిడునట్లు • లాపదనను
　　బాలుపడజేయనీకెట్టు • బాడియయ్యె॥ కాల॥ 88

సీ॥ ఒక్కింత కావ్యముల్ ♦ నిక్కిచూడనినాకు
ఘనకవిత్వప్రౌఢి ♦ కరపితయ్య
సంస్కృతాంధ్రజ్ఞాన ♦ సరణి లేశము లేని
జెడునిబూజార్హుని ♦ జేసితయ్య
ఇంతేని దేహాని ♦ స్పృహ లేనిజడుస్తకు
నెఱసీతిపలుకులు ♦ నేర్పితయ్య
రవ్వంతధర్మాభి ♦ రతి లేనిలోభికి
భగవదర్పణబుద్ధి ♦ బరపితయ్య

భళిర నే బాసునీదగు ♦ ప్రజ్ఞజూడ
రహీనిపస లేని పెద్దచ ♦ ట్రాతికిప్పుడు
నంచితంబుగ చివురుపు ♦ ట్టించినావు॥ కాల॥ 89

సీ॥ వెండిబంగరుకొండ ♦ విల్లునిల్లుయియుండ
జీవనంబోరులయా ♦ చింపవలెనె
యన్నోదకంబులు ♦ వెన్నుగాచుకయుండ
బోనంబుకింటింట ♦ బోవవలెనె
కనకాంబరుండుసహా ♦ కారియైవర్తించ
దిసిమొలభువనముల్ ♦ దిరుగవలెనె
కల్మిరాయడు సద ♦ క్రాంతుండై చరియింప
భవతిభిక్షంబని ♦ పలుకవలెనె

ఔరయెంతటి లోభిరా ♦ యనుచునిన్ను
నఖిలజనములు పలుదెస ♦ నాడికొనగ
సామివినలేను యికనునే ♦ నేమిసేతు॥ కాల॥ 90

సీ॥ చలిగట్టు దొరపట్టి • వలపించునీషోకు
తొగలసంగడితాల్పు • మొగలిరేకు
పెద్దబొజ్జగలయ్య • ముద్దుకుఱ్ఱడునీకు
ముంజేతగలడుము • మ్మొనలబాకు
బలుబొబ్బలిడునాలి • కలకలల్ చెవిసోకు
నవసినీకీర్తిమి • న్నందితాకు
తవకథాలాపముల్ • చెవులపండువునాకు
ఫాలాక్షుదయనున • న్నేలిసాకు

వగలుపోబోకు నిందల • పాలుగాకు
పడకుచీకాకునీకేల • కడుపరాకు
తెలిసెనీకకు వేఱొండు • దలచుకొనకు॥ కాల॥ 91

సీ॥ బలువన్నెజల్తారు • పులితోలువసనంబు
జింకపిల్లపసిండి • చేరునూలు
కదిసిదీపముమించు • నుదుటికుంకుమరేఖ
వెలలేనిచలువరా • యులకుళాయి
ఘనమణిస్థగితహా • కటిచిల్వపతకంబు
సరిలేనివెడదకెం • జడలబారు
యగ్గలంబైనమేల్ • బుగ్గకాటుకచుక్క
వెన్నెలల్ వెదజల్లు • చిన్నినవ్వు

గలిగిరహింపుచు రతనాల • గద్దెనెక్కి
గట్టురాచూలి మెడతాళి • గట్టువేళ
నభినుతింతును యానాటి • విభవమిపుడు॥ కాల॥ 92

సీ॥ శ్రీరమావరమిత్ర ♦ భారమానను బ్రోవ
నేరమా నీకు నే ♦ దూరమటర
చూడవా నన్నుకా ♦ పాడవా చిన్నిమా
టాడవా నీవుకు ♦ ట్టాడవటర
కోపమా నే జేయు ♦ పాపమాయిది యేమి
శాపమా గాక నా ♦ లోపమటర
పంతమా సామిసా ♦ మంతమా లేకధీ
మంతమా యిది బల ♦ వంతమటర

మౌళిధృతగంగ ♦ యంగజమదవిభంగ
విమలధవళాంగ భక్తహృ ♦ త్కమలభృంగ
మండితోత్తుంగ పాపత ♦ మఃపతంగ॥ కాల॥ 93

సీ॥ తొలిపుట్టు నెలవంక ♦ తలపాగఁగలవాఁడ
జిలుఁగుబుటేదారి ♦ చీరవాఁడ
రంగైన మేల్వన్నె ♦ బంగారుజడవాఁడ
జగమెల్ల బాలించు ♦ జాణగాఁడ
కడునీలమణి హెచ్చు ♦ మెడకప్పుగలవాఁడ
భూతిపూఁతలమాయ ♦ బూచివాఁడ
కసిబట్టి పగబట్టు ♦ కరకంకణమువాఁడ
యిద్దర పెండ్లాల ♦ నేలువాఁడ

కరుణగలవాఁడ విద్దెల ♦ గనమువాఁడ
వేల్పులకుఱేఁడ శిరముల ♦ సోల్పువాఁడ
నెమ్మినావాఁడ నిన్ను నే ♦ నమ్మినాఁడ॥ కాల॥ 94

సీ॥ సొగసైన హరిముద్దు ♦ నగుమోముపూదోట
కైలాసగిరిపెద్ద ♦ కంచుకోట
పాతాళభువనంబు ♦ పసిడిసొమ్ములమూట
చరియింతువెపుడు ఖే ♦ చరులబాట
బలుయుద్ధరంగంబు ♦ బాలురసయ్యాట
కోటివరాలునీ ♦ నోటిమాట
సంద్రపొద్దునయుండు ♦ సకలంబునీచోట
వీనులకింపునీ ♦ వీణెపాట

జాహ్నవీజూటచారుప ♦ ర్యల్లలాట
విబుధసంఘాట విశ్రుత ♦ వేదఘోట
రక్కసులపేటజిమ్మిత్రీ ♦ వాక్కుగోట॥ కాల॥ 95

సీ॥ వినుతింతురాసామి ♦ వేనోళ్ళ నీసేత
కద్దనీకొకపేరు ♦ పెద్దమోత
యంగజభూతినీ ♦ కగరు గంధపుపూత
పచ్చిగరళమునీకు ♦ మెచ్చుమేత
ధాతకైననురాక ♦ తప్పదునీవ్రాత
దోసాసురాళినీ ♦ కూసకోత
నీపేరుమదిదల్వ ♦ నిల్వడుయమదూత
జీవకోటికినెల్ల ♦ నీవెదాత

ప్రమథసంఘాతయాశ్రిత ♦ పారిజాత
పండితవ్రాత సంపూజ్య ♦ భవవిధూత॥ 96

సీ॥ పెండ్లాముతీపని • ప్రీతితో నెత్తిపై
నెక్కించుకున్న వా • రెవరుగలరు
రాణివాసము సేయు • రాచకన్యను రచ్చ
కెక్కించి త్రిప్పు వా • రెవరుగలరు
లంజ బేరము లేని • గంజిదాగనటంచు
నింటింటఁదిరుగువా • రెవరుగలరు
పాతివ్రతలఁబొందు • పనికిరాదనుకోక
నవచాట్లు పడ్డవా • రెవరుగలరు

ఇట్టివిపరీతచర్యగ • లట్టినీవు
వేల్పులకునెల్ల పెద్దని • విఱ్ఱవీగి
తిరుగుటేగాని సిగ్గెసు • శెలిసెగదర॥ కాల॥ 97

సీ॥ అనయంబుయుష్మదీ • యారాధనల్ సేయ
పురజనుల్ కొనియాడు • కొలకుగాదు
సతతంబు నిను వేడ్క • సంస్మరించుటలెల్ల
పుడమిలోదగు ప్రొద్దు • పోకగాదు
బహుదినంబులు నీదు • పదపద్మములు గొల్వ
ప్రాకటంబుగ పను • ల్లేకకాదు
వేమారు చేసాచి • వేడుటల్ మదినిన్ను
పృథుజీవనము లేని • విధముగాదు

సారమొక్కింతలేని సం • సారజలధి
నీదదరిలేక నమ్మిని • పాదయుగము
కొల్చుటేగాని వేరొక్క • కోర్కె లేదు॥ కాల॥ 98

సీ॥ హారమూస్పర్శనా ♦ హారమూ చెప్పవే
భూసురవంశసం ♦ భూతుఁడంచు
నేత్రమూవిపులాగ్ని ♦ హోత్రమూ తెల్పవే
వితతకౌశికగోత్ర ♦ విమలుఁడంచు
శూలమాశ్రితకల్ప ♦ మూలమూవినుపించు
రఘుపతిరాణ్మంత్రి ♦ రత్నమంచు
గాత్రమా శరదభ్ర ♦ పాత్రమా బోధించు
పరగనీకత్యంత ♦ భక్తుఁడంచు
యఖిలలోకాధిపతినీకు ♦ సంకితముగ
సీసశతకంబనెడు కృతి ♦ జేసెనంచు
పార్వతీనాథు చెవినాట ♦ బలుకిరయ్య॥ కాల॥ 99

సీ॥ పంకజాక్షస్తోత్ర ♦ పావకామలనేత్ర
గౌరీకళత్రమం ♦ గళమునీకు
శారదాభ్రశరీర ♦ చారుమౌక్తికహార
గజచర్మవసనమం ♦ గళమునీకు
కరధృతసారంగ ♦ ఘనభవభయభంగ
కరుణాంతరంగమం ♦ గళమునీకు
మందస్మితముఖార ♦ విందహృత్పరిపూర
ఘనజీవసంఘమం ♦ గళమునీకు
కాలకంధర నిత్యమం ♦ గళమునీకు
కలిజనోద్ధార నిత్యమం ♦ గళమునీకు
ఖండశశిమౌళి నిత్యమం ♦ గళమునీకు॥ కాల॥ 100

సంపూర్ణము.

[illegible]

శ్రీ వాల్మీకి శతకము

13410